RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 340 | ఆదివారం 22 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# జీవన్‌రెడ్డికి పార్టీ అండ

వివరాలు 2లో..



ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కోరాం

చర్చించిన అంశాలను పార్టీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

జగిత్యాల ప్రాంతానికి జీవన్ రెడ్డి పెద్దదిక్కు

ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గొంతుకగా ఉన్న నాయకుడు జీవన్ రెడ్డి

జీవన్ రెడ్డితో ముగిసిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ

కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ ముగిసింది. పార్టీ పెద్దల తీరుపై గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి.. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. బీఆర్ఎస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో జీవన్ రెడ్డిని కలిసిన మంత్రులు.. ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. చాలా సమయం జీవన్ రెడ్డితో చర్చలు జరిపిన మంత్రులు.. పార్టీలో ఆయనకు సముచిత ప్రాధాన్యం దక్కేలా అధిష్ఠానం చూసుకుంటుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, వీరి బుజ్జగింపులు సఫలీకృతం అయినట్లుగా కనిపించడం లేదు. జీవన్ రెడ్డితో భేటీ అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. పార్టీ మారే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని జీవన్ రెడ్డిని కోరామని మంత్రి తెలిపారు. జీవన్ రెడ్డికి పార్టీ అండగా నిలబడే ఆలోచన చేస్తుందన్నారు.



## మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. సిట్ బృందానికి చిక్కిన డ్రగ్ పెడ్లర్..

తెలుగు రాష్ట్రాల్లో మొయినాబాద్ డ్రగ్స్ కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సిట్ దర్యాప్తు చేపట్టిన ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం (రాఖ ఎజూావీ) అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది.

వార్త 2లో



## గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధరలు..

అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా భారత దేశంలో బంగారం ధరలు రోజురోజుకు భారీగా తగ్గుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. నిన్న (మార్చ్ 20) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,910 రూపాయలు..

వార్త 2లో



## 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్ స్థావరంపైకి ఇరాన్ మిసైల్స్!

ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం.

వార్త 2లో

## మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి షాక్..

బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై జరిగిన పోలీసుల దాడి, తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. మొయి నా బాద్‌లోని అజీజ్‌నగర్ పరిధిలో ఉన్న రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కార్యాకలాపాలకు నిలయంగా మారిందనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

వార్త 2లో



## ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నావ్ రేవంత్: హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. సీఎం రేవంత్ రేపు(ఆదివారం) సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధిస్తూ లేఖ విడుదల చేశారు. రేపు సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు హరీశ్ రావు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

వార్త 2లో



## ఘనంగా రంజాన్ వేడుకలు

**హైదరాబాద్:** రంజాన్ పర్వదినం పురస్కరించుకొని తెలంగాణ వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని దర్గాలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినం విశిష్టతను వివరిస్తూ మత పెద్దలు హితబోధ చేశారు. అదేవిధంగా పేద ముస్లిం కుటుంబాలకు దానధర్మాలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రామగుండంలో ఈద్గాల వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, మేయర్ మహంకాళి స్వామి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అదేవిధంగా బడ్జెట్లో సైతం పెద్ద ఎత్తున మైనార్టీ సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి తెలిపారు.



## ఇరాన్ ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాం: ట్రంప్



**వాషింగ్టన్:** ఇరాన్ నౌకాదళం, వైమానిక దళాన్ని నాశనం చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. సైనిక పరంగా ఇరాన్ పని అయిపోయిందని అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఖర్గ్ ద్వీపానికి సంబంధించి తమ వద్ద ఉన్న ప్రణాళికలు చెప్పలేనని, ఇరాన్ ను తీవ్రంగా దెబ్బతీస్తున్నామని తెలియజేశారు. హోర్ముజ్ జలసంధి గురించి తమకు అవసరం లేదని, యూరప్, జపాన్, చైనా, కొరియాకు అవసరం కాబట్టి వారు జోక్యం చేసుకోవాలని సూచించారు. హోర్ముజ్ జలసంధి తెరిపించేందుకు పెద్ద సంఖ్యలో నౌకలు అవసరమని, హోర్ముజ్ ను తెరిపించేందుకు నాటో సాయం చేయగలదు.. కానీ వారికి ధైర్యం లేదని ట్రంప్ విమర్శించారు.



2 లో..

## సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి: సజ్జనార్

స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత అపరిచితులతో ఏర్పడుతున్నపరిచయాలు యువతులను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. "ఇటీవల కాలంలో ఈ తరహా విషాదకర ఘటనలు నా దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. ఆ కథనాలు చూశాక ఎంతో బాధనిపిస్తోంది

# జీవన్ రెడ్డికి పార్టీ అండ

## ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కోరాం

## చర్చించిన అంశాలను పార్టీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

## జగిత్యాల ప్రాంతానికి జీవన్ రెడ్డి పెద్దదిక్కు

## ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గొంతుకగా ఉన్న నాయకుడు జీవన్ రెడ్డి

## జీవన్ రెడ్డితో ముగిసిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ

జగిత్యాల, అన్వేషనేత్రం ప్రతినిధి



కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ ముగిసింది. పార్టీ పెద్దల తీరుపై గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి.. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. బీఆర్ఎస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో జీవన్ రెడ్డిని కలిసిన మంత్రులు.. ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. చాలా సమయం జీవన్ రెడ్డితో చర్చలు జరిపిన మంత్రులు.. పార్టీలో ఆయనకు సముచిత ప్రాధాన్యం దక్కేలా అధిష్ఠానం చూసుకుంటుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, వీరి బుజ్జగింపులు సఫలీకృతం అయినట్లుగా కనిపించడం లేదు. జీవన్ రెడ్డితో భేటీ అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. పార్టీ మారే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని జీవన్ రెడ్డిని కోరామని మంత్రి తెలిపారు. జీవన్ రెడ్డికి పార్టీ అండగా నిలబడే ఆలోచన చేస్తుందన్నారు. ఆయనతో చర్చించిన అంశాలను పార్టీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. జగిత్యాల ప్రాంతానికి జీవన్ రెడ్డి పెద్దదిక్కు అని.. అభివృద్ధి కోసమే 10 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. జీవన్ రెడ్డి గురించి తెలంగాణ రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ ఉండరన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గొంతుకగా ఉన్న నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి బాధపడితే తాము బాధపడినట్లేనని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు జీవన్ రెడ్డితో గతంలో మాట్లాడారని మంత్రి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను జీవన్ రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ వివరాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి చెప్పారు.

### జీవన్ రెడ్డి ఆగ్రహం..

తన పట్ల పార్టీ పెద్దలు అనుసరిస్తున్న వైఖరిపై మంత్రుల వద్ద జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇన్ని అవమానాలు ఎదుర్కొంటూ పార్టీలో ఇంకా ఎందుకు కొనసాగాలని మంత్రులను ప్రశ్నించారు జీవన్ రెడ్డి. పార్టీలో గౌరవం లేనప్పుడు ఎందుకు ఉండాలని నిలదీశారు. దీంతో మీ సమస్యకు పరిష్కారం ఏంటని జీవన్ రెడ్డిని ప్రశ్నించారు మంత్రులు. స్పందించిన జీవన్ రెడ్డి.. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలను పక్కన పెట్టడమే తన సమస్యకు పరిష్కారమని మంత్రులకు తేల్చి చెప్పారు. ఇన్ని అవమానాలు భరిస్తూ పార్టీలో ఎందుకు ఉండాలని అడుగుతున్న తన కుమారులకు ఏం సమాధానం చెప్పాలని మంత్రులను అడిగిన జీవన్ రెడ్డి.. సారీ చెప్పి సమావేశాన్ని ముగించేశారు.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి షాక్..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై జరిగిన పోలీసుల దాడి, తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి.

### పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ సీజ్: అసలేం జరిగిందంటే..?

మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ పరిధిలో ఉన్న రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కార్యాకలాపాలకు నిలయంగా మారిందనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన సమయంలో ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

### భూ వివాదం - రెవెన్యూ అధికారుల నివేదిక

రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ నిర్మాణం చుట్టూ అనేక చట్టపరమైన చిక్కులు ఉన్నాయి. అజీజ్‌నగర్‌లోని సర్వే నంబర్ 177/33లో సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫామ్‌హౌస్ నిర్మించారు. ఈ భూమిని 2006లో రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ప్రభుత్వ 'భూభారతి' రికార్డుల్లో ఈ భూమి జంగయ్య అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు గుర్తించారు.

### రిజిస్ట్రేషన్ అక్రమాలు..

నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని విక్రయించడం లేదా రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం. అసైన్డ్ భూమిపై రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది.? , దానికి సహకరించిన అధికారులు ఎవరు..? అనే కోణంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు.

### పోలీసుల చర్యలు..

ఈ కేసులో పోలీసులు అత్యంత వేగంగా చర్యలు తీసుకున్నారు. రోహిత్ రెడ్డిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత, నేరుగా ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్, విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న కార్యక్రమాలు, భూ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులకు పోలీసులు అధికారిక లేఖలు రాశారు.

### ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర..

గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన ఇప్పుడు వరుసగా చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అక్రమ నిర్మాణాలు, అసైన్డ్ భూముల ఆక్రమణలపై ప్రస్తుత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోండటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నావ్ రేవంత్: హరీశ్ రావు

సిద్దిపేట: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. సీఎం రేవంత్ రేపు(ఆదివారం) సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధిస్తూ లేఖ విడుదల చేశారు. రేపు సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు హరీశ్ రావు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా, రేపు సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మెట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలి.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. సిట్ బృందానికి చిక్కిన డ్రగ్ పెడ్లర్..

రంగారెడ్డి జిల్లా: తెలుగు రాష్ట్రాల్లో మొయినాబాద్ డ్రగ్స్ కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సిట్ దర్యాప్తు చేపట్టిన ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం ([illegible]) అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్( డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. తాజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లిస్తున్నారు సిట్ అధికారులు.

# గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధరలు..

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా భారత దేశంలో బంగారం ధరలు రోజురోజుకు భారీగా తగ్గుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. నిన్న (మార్చ్ 20) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,910 రూపాయలు.. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,36,550 రూపాయలు ఉండింది. ఈ రోజు బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ బంగారంపై 2,940 రూపాయలు.. 22 క్యారెట్ బంగారంపై 2,750 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,970 రూపాయల దగ్గర.. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,33,800 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.


### వెండి ధరలు పతనం

బంగారం మాదిరిగానే వెండి ధరలు కూడా భారీగా పతనం అయ్యాయి. నిన్న కిలో వెండి 2,60,000 రూపాయల దగ్గర.. 100 గ్రాముల వెండి 26,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు కిలోపై 10 వేల రూపాయలు.. 100 గ్రాములపై వెయ్యి రూపాయలు తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి 2,50,000 రూపాయల దగ్గర, 100 గ్రాముల వెండి 25 వేల రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్ స్థావరంపైకి ఇరాన్ మిసైల్స్!

ఇంటర్నెట్ డెస్క్:

ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించలేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టార్గెట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది.



# సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి: సజ్జనార్

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత అపరిచితులతో ఏర్పడుతున్నపరిచయాలు యువతులను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. "ఇటీవల కాలంలో ఈ తరహా విషాదకర ఘటనలు నా దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. ఆ కథనాలు చూశాక ఎంతో బాధనిపిస్తోంది. సైబర్ నేరగాళ్లు అందమైన యువకులు లేదా సినీ నటుల ఫోటోలను డీపీలుగా పెట్టుకుని నకిలీ ఖాతాలతో అమ్మాయిలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారు. ఆ మాయమాటలకు ఆకర్షితులై కొందరు ఆడపిల్లలు వారిని గుడ్డిగా నమ్మి తమ వ్యక్తిగత ఫోటోలను, వీడియోలను పంచుకుంటున్నారు" అని తెలిపారు. ఆ ఫోటోలను వారితో పంచుకోగానే ఆ అపరిచితులు రాక్షసులుగా మారిపోయి వాటిని అడ్డంపెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. వాటిని మార్ఫింగ్ చేసి డబ్బులు కావాలని, భౌతికంగా కలవాలని వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పరువు పోతుందన్న భయంతో, ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేక కొందరు అమ్మాయిలు అడిగినంత డబ్బులు ముట్టజెబుతూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఈ వేధింపులు తాళలేక కొందరు తమ ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు విజ్ఞప్తి ఒక్కటేనని, మీకు ఆన్‌లైన్‌లో ఇలాంటి సమస్య లేదా అన్యాయం ఎదురైతే అస్సలు భయపడవద్దని, ఆ సైబర్ నేరగాళ్ల బ్లాక్ మెయిలింగ్‌కు లొంగవద్దని, ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వెంటనే ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు లేదా స్నేహితులకు చెప్పాలని అన్నారు. ఏమాత్రం సంకోచించకుండా డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కాస్త సమయం గడుపుతూ, వారు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేదానిపై గమనిస్తూ ఉండాలని సూచించారు. ఫేక్ ప్రొఫైల్స్, ఫేక్ నెంబర్లు, వీపీఎన్‌లు వాడితే పోలీసులకు పట్టుబడబోమని సైబర్ నేరగాళ్లు భ్రమల్లో ఉండవద్దని, మీరు ఎక్కడున్నా సరే పట్టుకొచ్చి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉంటూ, అన్యాయం జరిగితే ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# విజయ్ ఎన్నికల్లో పోటీ చేయడంపై ప్రశ్న... కమల్ హాసన్ ఏమన్నారంటే?

సినీ నటుడు విజయ్ పార్టీని స్థాపించడం, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంపై మీడియా అడిగిన ప్రశ్నకు ప్రముఖ నటుడు కమల్ హాసన్ స్పందించిన తీరుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. తమిళనాడులో డీఎంకే పార్టీతో పొత్తు చర్చలు తదితర అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఇదే సమయంలో మీడియా ప్రతినిధులు విజయ్ పార్టీ గురించి ప్రశ్నించారు. పెరంబూర్ నుంచి విజయ్ పోటీ చేసే అవకాశముందని, దీని గురించి మీరు ఏం చెబుతారని మీడియా ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు కమల్ హాసన్ నవ్వుతూ, "ఆ విషయాలు నాకెందుకు? నాకు చాలా పనులు ఉన్నాయి, వాటిపైనే దృష్టి పెట్టాలి" అని బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సహనటుడు రాజకీయ పార్టీని ఏర్పాటు చేసినప్పుడు శుభాకాంక్షలు తెలియజేయడం కనీస మర్యాద అని, కానీ నిర్లక్ష్యంగా మాట్లాడటం సరికాదని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమల్ హాసన్ ఇంకా మాట్లాడుతూ, రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్‌లతో కలిసి తాను నటిస్తున్న చిత్రంపై స్పందించారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ చిత్రం షూటింగ్ మొదలవుతుందని అన్నారు. తనకు రాజకీయంగా చాలా పనులు ఉన్నాయని, అలాగే సినిమాల్లో నటించాల్సి ఉందని వెల్లడించారు.



తుంగతుర్తి నియోజకవర్గం ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలో గొట్టిపర్తి గ్రామం లో మహాత్మ జ్యోతిరావు ఫులే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ శ్రీ మందుల సామేలు, తమ ప్రసంగంలో మహాత్మ గారి జీవితం, విద్య, సమాజ సేవ, మరియు విద్యావంతులపై మానవత్వం పెంపొందించేందుకు చేసిన కృషిని ప్రత్యేకంగా గుర్తించారు. ఆయన మాటల్లో, "మహాత్మ జ్యోతిరావు ఫులే తన జీవితం ద్వారా సమాజానికి ప్రేరణనివ్వడం, విద్యా ప్రబోధన మరియు సమానత్వం కోసం పోరాడడం మనందరికీ ఆదర్శంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతేకాక, ఈ కార్యక్రమం ద్వారా యువతకి ప్రేరణ ఇవ్వడం, వారి అచ్ఛుత కాలాన్ని మెరుగుపరచడం సులభం అవుతుందని గుర్తు చేసిన,
తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు




తెలంగాణ ప్రజలకు,ముస్లిం సోదరి సోదరుల కు ,బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు
లిరంజాన్ పండుగ శుభాకాంక్షలుమత సామరస్యానికి ప్రతీకైన ఈ పండుగ మన అందరి లో ఐక్యత,సోదరా భావాన్ని పెంచాలని ఆ అల్లా అనుగ్రహం గ్రామ ప్రజలందరి ఉండాలని కోరుకుంటూ




అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం
మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,
మనలో కొత్త ఉత్సాహం నింపాలని ఆకాంక్షిస్తూ..
ముస్లిం సోదర, సోదరీమణులందరికీ
రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు




రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు, ప్రార్థనలకు చివరి అంకమైన 'ఈద్–ఉల్–ఫితర్' సోదరభావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షిస్తూ... ???
ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు




తెలంగాణ ప్రజలకు,ముస్లిం సోదరి సోదరుల కు ,బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు
లిరంజాన్ పండుగ శుభాకాంక్షలు
మత సామరస్యానికి ప్రతీకైన ఈ పండుగ మన అందరి లో ఐక్యత,సోదరా భావాన్ని పెంచాలని ఆ అల్లా అనుగ్రహం గ్రామ ప్రజలందరి ఉండాలని కోరుకుంటూ..



ప్రభుత్వ శాసన సభ విప్ గా నియామకం అయిన మన ప్రియతమా నాయకులు నకేరకల్ శాసన సభ్యులు శ్రీ వేముల వీరేశం అన్నగారిని కలిసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి గారు..











తెలంగాణ ప్రజలకు,ముస్లిం సోదరి సోదరుల కు ,బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు
లిరంజాన్ పండుగ శుభాకాంక్షలు
మత సామరస్యానికి ప్రతీకైన ఈ పండుగ మన అందరి లో ఐక్యత,సోదరా భావాన్ని పెంచాలని ఆ అల్లా అనుగ్రహం గ్రామ ప్రజలందరి ఉండాలని కోరుకుంటూ..




రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు, ప్రార్థనలకు చివరి అంకమైన 'ఈద్–ఉల్–ఫితర్' సోదరభావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షిస్తూ... ???
ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# 'సమున్నత' విద్య!




యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ప్రతిపాదించిన అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్‌ఓసిఎఫ్) విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడటమే తప్ప వేరేమీ కాదు. ప్రముఖ విద్యావేత్త, చరిత్రకారిణి రొమిలా థాపర్ వ్యాఖ్యానించినట్లు ఎల్‌ఓసిఎఫ్ విద్య నాణ్యతను పలుచన చేయడాన్ని సూచిస్తుంది. ఈ ముసాయిదా, ఉన్నత విద్యలో విద్యార్థులను ప్రశ్నలు %-% జవాబుల ఫార్మాట్లకే పరిమితం చేస్తుందని, విద్యార్థుల్లో క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తడాన్ని ప్రోత్సహించడానికి బదులుగా బట్టీపట్టే విధానంగా మార్చే ప్రమాదం ఉందని ఆమె చేసిన హెచ్చరికను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలి. ఏం బోధించాలి.. ఏం పరిశోధించాలి అనే నిర్ణయాలు ఆయా యూనివర్సిటీలదే తప్ప ప్రభుత్వమో లేదా మరేదైనా సంస్థ పైనుండి పెత్తనం చేస్తామనడం తగదు. ప్రతి విభాగంలోనూ ఏం బోధించాలి, ఎలా బోధించాలి అనేది ఆయా యూనివర్సిటీ సిలబస్, కరిక్యులమ్ వంటివాటిపై ఆధారపడి ఉంటుంది తప్ప ప్రభుత్వం నిర్దేశించకూడదు. అవి విద్యా రంగ నిపుణులు, అత్యాధునిక జ్ఞానం కలిగిన వారికి సంబంధించినవే కానీ పాలనా వ్యవహారాల్లో తలమునకలైవుండే రాజకీయ నేతలకు కాదు. అకడమీషియన్లు చేయాల్సిన పనులు బ్యురోక్రాట్లు లేదా పొలిటీషియన్లు చేయాలనుకోవడం మూర?త్వమే అవుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఎవరికైనా చిన్నప్పుడు చదువుకున్న 'కుక్క-గాడిద' కథ గుర్తుకొస్తుంది. యుజిసి ముసాయిదా పత్రంలో, 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'పై స్పష్టత లేకపోవడం, విద్యాపరమైన భాగం లేకపోవడం అభ్యంతరకరమైన విషయం.

ఈ భావన ఏమిటో వివరించేందుకు సరైన నిర్వచనం లేదా విశ్లేషణాత్మక ఫ్రేమ్‌వర్క్ కూడా లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. పైపెచ్చు 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'ను హిందూ సహకార అంశం అన్న భావనను యుజిసి ముందుకు తేవడం దారుణం. ఇటువంటి అంశాలపై విధానపరమైన ముసాయిదాలను విశ్వవిద్యాలయాలకు పంపేటపుడు విద్యావిషయక ప్రాధాన్యతే కీలకమైనదిగా ఉండాలి. అలా కాకుండా ఒక భావజాలాన్ని బలవంతంగా రుద్దేందుకు యత్నించడం అధికార దుర్వినియోగమే అవుతుంది. సింధు లోయ నాగరికత సహా భారత దేశ చరిత్ర, రెండు శతాబ్దాలపాటు వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన మహోద్యమం గురించిన అంశాలు ఎన్నో వున్నాయి. చరిత్ర, సంస్కృతి మాత్రమేగాక యావత్ విద్యావిషయక అంశాలపై శాస్త్రీయత ప్రాతిపదికగా పరిశోధనలు, విశ్లేషణలూ జరగాలి. అందుకు విశ్వవిద్యాలయాలు అత్యున్నత స్థాయి వేదికలు కావాలి. అక్కడ విశ్వవ్యాపితమైన లౌకిక భావనలు పరిఢవిల్లాలి తప్ప అవి సంకుచితత్వంతో కునారిల్లరాదు. ఉన్నత విద్యా రంగంలో భారత్ ఎన్నో మైలురాళ్లను దాటింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే అభివృద్ధి చేసిన ఐఐటిలు ప్రపంచ ఖ్యాతిని ఆర్జించాయి. వైద్య పరిశోధనలో ఎయిమ్స్ ప్రముఖమైన సంస్థ. నాటి ఆర్యభట్టు నుండి ఈనాటి ఇస్రో వరకు భారత ఖ్యాతి దిగంతాలు వ్యాపించినదే! వివిధ రాష్ట్రాలలోని అనేక విశ్వవిద్యాలయాలు పేరెన్నికగన్నాయి. విద్యా నైపుణ్యాలను వృద్ధిగావించడమే పరమావధిగా నడుస్తున్న ఉన్నత విద్యా రంగంలో జోక్యం చేసుకోవడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల ద్వారా సకల ప్రయత్నాలూ చేస్తోంది. వివిధ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సెలర్ల హోదాలో గవర్నర్లు అటువంటి కుట్రలకు పాల్పడడం జగమెరిగిన సత్యం. ఉన్నత విద్యారంగాన్ని మతతత్వ పూరితం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగానే యుజిసి తాజాగా ఎల్‌ఓసిఎఫ్ ముసాయిదాను రాష్ట్రాలకు పంపింది. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడే ప్రయత్నాలను విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, ఈ రంగంలోని వారంతా ఒక్కటై తిప్పికొట్టాలి. విశ్వవిద్యాలయాలను, ఉన్నత విద్యను సమున్నతంగా నిలపడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ సాగాలి.

# సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

# చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ-కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న-సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్-టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్‌సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ-పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్టులనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రేపటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

## విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.



## ప్రత్యేక ప్రార్థన















అన్వేషనేత్రం ప్రతినిధి

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మసీదు వద్ద ఑ ఇస్లాంపూరం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.. రంజాన్ మాసం ప్రేమ, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలోని మైనార్టీ సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు.. ప్రభుత్వం తరపున మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంతో పాటు రంజాన్ తోఫా అందజేసినట్లు తెలిపారు.. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు.



## సాహిత్యం సమాజానికి దిశానిర్దేశం









అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన ప్రముఖ కవి తుల శ్రీనివాస్ గారి "పచ్చబొట్టు (కవిత్వం)" ఆవిష్కరణ సభలో ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సాహిత్యం సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తుందని, కవిత్వం భావ వ్యక్తీకరణకు అద్భుతమైన సాధనమని పేర్కొన్నారు. యువ కవులు, రచయితలు ముందుకు వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కవి తుల శ్రీనివాస్ గారిని అభినందిస్తూ ఆయన రచనలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.















తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులైన గౌరవ నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం సార్ గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సల్ల రాజు బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు



అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం
మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,
మనలో కొత్త ఉత్సాహం నింపాలని ఆకాంక్షిస్తూ..
ముస్లిం సోదర, సోదరీమణులందరికీ
రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు



# నల్గొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యం









అన్వేషనేత్రం ప్రతినిధి


నల్గొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పేర్కొన్నారు.. ఈరోజు నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామంలో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు సాగునీటి కాలువలను ద్విచక్ర వాహనంపై స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు..అనంతరం కొండపాకగూడెం నుండి అప్పాజీపేట వరకు నూతనంగా నిర్మించనున్న పిల్ల కాలువ పనులకు శంకుస్థాపన చేశారు..బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి చెరువును నింపి,ప్రతి ఎకరానికి సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు..నిర్దేశించిన పనులను నాణ్యతతో,వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు స్పష్టం చేశారు..







ఈరోజు పవిత్ర రంజాన్ మాసం నెలరోజులు ఉపవాసం కఠోర దీక్షతో ఈరోజు రంజాన్ పండగ జరుపుకుంటున్న సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో వివిధ చోట్ల నన్ను రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సత్కరించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




తెలంగాణ శాసనసభ విప్ గా నియమితులైన
నకిరేకల్ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ వేముల వీరేశం గారికి శుభాకాంక్షలు తెలియజేసిన
మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గారు
మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

తెలంగాణ ప్రజలకు,ముస్లిం సోదరి సోదరుల కు ,బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు
లిరంజాన్ పండుగ శుభాకాంక్షలు
మత సామరస్యానికి ప్రతీకైన ఈ పండుగ మన అందరి లో ఐక్యత,సోదరా భావాన్ని పెంచాలని ఆ అల్లా అనుగ్రహం గ్రామ ప్రజలందరి ఉండాలని కోరుకుంటూ

మీ
గుత్తా అమిత్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.

# యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





సూర్యాపేట, మార్చ్ 21, అన్వేషనేత్రం :

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సాధించాలని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఎదురుగా శ్రీ దుర్గా మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్ ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత చదువుకొని ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహపడకుండా స్వశక్తిగా ఎదిగి స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి అభివృద్ధి చెందాలని తెలియజేశారు ఈ సందర్భంగా శ్రీ దుర్గా మెడికల్ షాప్ నిర్వాహకులు శివ యాదవ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, కౌన్సిలర్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్యాది, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రహీం, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యమా ప్రభాకర్, కార్యదర్శి మూషం హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి నియోజకవర్గంఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం రంజాన్ పండుగ సందర్భంగా వీణ సలీం గారి ఇంటి దగ్గర విచ్చేసి వారి కుటుంబ సభ్యుల కు రంజాన్ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు! తెలియజేశారు.ఈ పవిత్ర నెల మీకు హర్షం, శాంతి మరియు అబ్బురు వ్యక్తిత్వాన్ని అందించాలని కోరుకుంటున్నా.

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ గారు








అన్వేషనేత్రం ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఎస్సీ సెల్ విభాగ నాయకులు కార్యకర్తలు బలంగా పనిచేస్తూ ముందుండాలని కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరుగుతుందని మండల ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రతి సమస్యలో ముందుండి పోరాడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ గారి మరియు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య అధ్యక్షతన నూతన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుల నియమగాలను త్వరలోనే చేపడతామని ఈ సమావేశంలో డిసిసి



నరేష్ యాదవ్ గారు పేర్కొన్నారు లి ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ విభాగం నాయకులు, దుర్గం శేఖర్ గారు, =ూా మెంబర్ దూడ రాజేశ్వర్, కొత్తూరి లక్ష్మణ్, బిక్కి గంగన్న, మేకల జితేందర్, పుంద్ర నర్సింలు, నడుకుంటి ప్రభాకర్,ఎ. లక్ష్మన్న, పొట్ట అశోక్,ఆశన్న, అదవాలే రేఖ ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం
మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,
మనలో కొత్త ఉత్సాహం నింపాలని ఆకాంక్షిస్తూ..
ముస్లిం సోదర, సోదరీమణులందరికీ
రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు




నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో కూడిన ప్రార్థనలు పూర్తి చేసుకుని.. నేడు భక్తిశ్రద్ధలతో ఈద్ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు. ఆ అల్లాహ్ కరుణాకటాక్షాలు మన రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను...??
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# శేరిలింగంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు: ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్








**శేరిలింగంపల్లి, మార్చి 21:అన్వేషనేత్రం ప్రతినిధి**

రంజాన్ పవిత్ర పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శు భాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. శనివారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, ముస్లిం సోదరుల ఇళ్లకు స్వయంగా వెళ్లి





పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి ప్రతీక అని, నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




ఉచిత సన్న బియ్యానికి బడ్జెట్ లో భారీ నిధులు
రాష్ట్రంలో 1.05 కోట్లకు పైగా రేషన్ కార్డులు
ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల ఉచిత సన్న బియ్యం
సబ్సిడీ కోసం బడ్జెట్ లో రూ.3,000 కోట్ల కేటాయింపు
లబ్ధిదారులు పెరగడంతో గత ఏడాదితో పోల్చితే
నిధులు భారీగా పెంపు

# తెలంగాణ సమాజం మత సామరస్యానికి ప్రతీక

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్











**అన్వేషనేత్రం ప్రతినిధి**

రంజాన్ పండుగ పవిత్రతకు, మత సామరస్యానికి ప్రతీక అని మల్కాజ్గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కీసరం సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్ శామీర్‌పేట్‌లో తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్, మేడ్చల్--మల్కాజిగిరి సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ షాఫిఉద్దీన్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసాలు ఆచరించడం ద్వారా సహనం, సేవా భావం, దాతృత్వం పెంపొందుతాయని తెలిపారు. తెలంగాణలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి పండుగలు జరుపుకోవడం మన సంస్కృతికి నిదర్శనం అని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ా. ు సెల్ ఛైర్మెన్ బిలియా నాయక్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఛైర్మెన్ జితేందర్ రెడ్డి,సికింద్రాబాద్ డీసీసీ దీపక్ జాన్, అధ్యక్షులు మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నర్సింహా యాదవ్, జిల్లా =ూ మెంబెర్ జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, అలియాబాద్ మున్సిపల్ ఛైర్మెన్ శిరీష కృష్ణ రెడ్డి, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు



**అన్వేషనేత్రం ప్రతినిధి**

బేగంపేట్ డివిజన్ అధ్యక్షులు ఆమాన్ఉల్లాహ్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యం అతిథిగా తెలంగాణ ుఏ=జు×ూ వైస్ ఛైర్మన్ మరియు ప్రెసిడెంట్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషీ గారు హాజీరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ నాయకులు సృంజిత్ గౌడ్, ూవీజ(ఖ్రూ) డైరెక్టర్ అరుణ్ కుమార్ గౌడ్ మరియు ముస్లిం సహోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..

**అన్వేషనేత్రం ప్రతినిధి**



రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ,ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.. నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు..వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు









విద్య,ఉద్యోగ రంగాల్లో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన విషయం గుర్తు చేశారు..ఆ నిర్ణయంతో ముస్లిం సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు..ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

# కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతల రెడ్డి

తెలంగాణ బడ్జెట్ విద్యా వైద్య, సంక్షేమానికి పెద్ద పీట వేసింది..
లిబడ్జెట్ పై ఖు= ఆత్మపరిశీలనక చేసుకోవాలి..
లిగత ఎతీం పాలనలో సంక్షేమం, విద్య, వైద్య రంగాలకు మొండి చెయ్యి చూపారు....
లిరేవంత్ పాలన్లో సంక్షేమనికి కృషి చేశారు....ప్రజా పాలన లో తెలంగాన అభివృద్ధికి పునాది వేశారు....దేశ చరిత్రలో తెలంగాణ రాష్టం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచింది...విదేశీ పెట్టుబడులకు తెలంగాణ రాష్టం కేంద్రంగా కేంద్ర బిందువుగా మారింది.... నేతలు బడ్జెట్ పైన విమర్శలు మానుకోవాలి....పాలనలో వైద్య, విద్య రంగాలను పూర్తిగా ప్రైవేటీకరణ చేశారు....
లి2026 బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మరింతగా బలోపేతం అవుతుంది....రేవంత్ పాలన్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతుల సంక్షేమానికి, వ్యవసాయ ఉత్పత్తిలకు ఆలోచన చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట








### భారత్‌లో 2028 ప్రపంచ ఇండోర్

# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్

2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. పోలాండ్‌లోని టోరూన్ నగరంలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2028 సంవత్సరానికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులను భారత్‌కు అప్పగించామని వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ అదిల్లే సుమరివాలా ప్రకటించారు. ఈ ఏడాదికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోలాండ్ నగరంలో మార్చి 20–22 వరకు జరగనుంది. ఈ ఈవెంట్ ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ 2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇచ్చే బాధ్యతకు భారత్‌కు అప్పగించింది. ఈ క్రమంలో ఈ మెగా ఈవెంట్ ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని కళింగ ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగనుంది. కాగా, 2028 ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కోసం తమ బిడ్‌ను ఈ ఏడాది ప్రారంభంలోనే భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) వేసింది. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యుల బృందం ఈ ఏడాది జనవరిలో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో ఉన్న అత్యాధునిక ఇండోర్ సదుపాయాన్ని పరిశీలించింది. ఈ క్రమంలో తాజా నిర్ణయం వెలువడింది.కాగా, 2028లో జరగబోయే ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంపై ఏఎఫ్ఐ అధ్యక్షుడు బహదూర్ సింగ్ సగూ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుతోందనడానికి ఈ పరిణామం ఒక సూచిక అని పేర్కొన్నారు. “ప్రపంచ అథ్లెటిక్స్ 2028 ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌ను నిర్వహించే బాధ్యతను భారత్‌కు అప్పగించింది. ఇది భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుదలకు నిదర్శనం. ప్రముఖ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరుసగా ఒలింపిక్, ప్రపంచ పతకాలు గెలిచినప్పటి నుంచి భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.” అని బహదూర్ సింగ్ సగూ వెల్లడించారు.

# కెప్టెన్లు మారుతున్నా మారని పంజాబ్, ఢిల్లీ రాత

పీఎల్ వచ్చిన తరువాత ప్రపంచ క్రికెట్?లో చాలా రాకల మార్పులు వచ్చాయి. అయితే ఈ 19ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కొన్ని జట్లు కప్పుల మీద కప్పులు గెలుస్తుంటే, మరికొన్ని జట్లు మాత్రం ఇంకా ‘ఈసారి కప్పు కొట్టాలి’ అనే నినాదంతోనే సరిపెట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ , ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఈ జాబితాలో ముందు వరుసలో ఉంటాయి. ఈ రెండు జట్లలో ఆటగాళ్లు మారుతున్నారు, కోచ్‌లు మారుతున్నారు, అన్నింటికంటే ముఖ్యంగా కెప్టెన్లు రికార్డు స్థాయిలో మారుతున్నారు. కానీ, ఆఖరి మెట్టు మీద మాత్రం ఈ జట్లు బోల్తా పడుతూనే ఉన్నాయి. ఐపీఎల్?లో సక్సెస్ ఫుల్ టీమ్స్ అయిన సీఎస్కే, ముంబయి జట్లను గమనిస్తే వాటిలో కెప్టెన్సీ విషయంలో ఒక స్పష్టమైన నిలకడ కనిపిస్తుంది. కానీ పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు దీనికి పూర్తి విరుద్ధం. గడిచిన 19 సీజన్లలో పంజాబ్ కింగ్స్ ఏకంగా 17 సార్లు కెప్టెన్సీలో మార్పులు చేసింది. ఐపీఎల్?లో



అత్యధిక సార్లు కెప్టెన్లను మార్చిన జట్టుగా పంజాబ్ నిలిచింది. మరోవైపు ఢిల్లీ కూడా దాదాపు 13 మంది సారథులను మారుస్తూ ప్రయోగాలు చేసింది.పంజాబ్ జట్టులోకి వచ్చిన కెప్టెన్ల జాబితా చూస్తే అంతా హేమాహేమీలే కనిపిస్తారు. యువరాజ్ సింగ్?తో మొదలైన ఈ ప్రస్థానం కుమార్ సంగక్కర, మహేల జయవర్ధనే, ఆడమ్ గిల్‌క్రిస్ట్, జార్జ్ బెయిలీ, గ్లెన్ మాక్స్‌వెల్, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్ వరకు చేరుకుంది. వీరితో పాటు మధ్యలో పలువురు కెప్టెన్లు కూడా బాధ్యతలు చేపట్టారు. ఇంతమంది దిగ్గజాలు జట్టును నడిపించినా, లాంగ్ రన్?లో జట్టును నిలకడగా విజయ తీరాలకు చేర్చడంలో మాత్రం యాజమాన్యం విఫలమవుతూనే వచ్చింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA





# షోలేను వందరెట్లు మించిన మూవీ

### 'ధురంధర్ 2' పై ఆర్జీవి రివ్యూ

'ధురంధర్ 2' కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకుల్లో జోష్ పెంచుతూ.. వారి అంచనాలను రెట్టింపు చేసేలా పోస్ట్ పెట్టారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'ధురంధర్' మొదటిభాగం వచ్చినప్పటినుంచి వరుస పోస్ట్‌లతో చిత్రబృందంపై ప్రశంసలు కురిపిస్తోన్న ఆయన.. తాజాగా దీని రెండో భాగం చూసినట్లు వెల్లడించారు. ‘రాత్రి 'ధురంధర్ 2' చూశాను. ఆడియో, విజువల్ అన్నీ కట్టిపడేసేలా ఉన్నాయి. ఇది కచ్చితంగా 'షోలే' సినిమా కంటే వంద రెట్లు అద్భుతంగా ఉంది. బాక్సాఫీస్ వసూళ్లు, సామాజిక ప్రభావం, సినిమాటిక్ గ్రామర్ పరంగా ఈ చిత్రం ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఇది మునుపటి సినిమా ప్రపంచాన్ని పూర్తిగా కనుమరుగు చేస్తుంది. 'మొఘల్–ఎ–ఆజం' వంటి గొప్ప చిత్రాల నుంచి ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీ 'ధురంధర్ 2' ముందు కేవలం టీవీ సీరియల్స్ లాగే కనిపిస్తాయి. ఇది ఒక సినిమా మాత్రమే కాదు.. అంతకుమించి. ఒక కొత్త సినిమాటిక్ అనుభూతినిస్తుంది. భారతీయ సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకెళ్తుంది అని అన్నారు. దర్శకుడు ఆదిత్యధర్ ప్రతిభను ప్రశంచారు.

# థియేటర్ థ్రిల్ ఎంజాయ్ చేయండి

ధురంధర్ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు అభిమానులకు బ్యాడ్ న్యూస్. మార్చి 19న మూవీ విడుదల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. హిందీతో పాటు దక్షిణాది భాషల్లో ఈ మూవీని విడుదల చేస్తున్నారు. 'ధురంధర్: ది రివెంజ్' ప్రీమియర్‌ను తెలుగులో చూడాలని టికెట్ బుక్ చేసుకున్న అభిమానులకు నిరాశ ఎదురైంది. పలు మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రీమియర్స్‌ను క్యాన్సిల్ చేశాయి. టికెట్లు బుక్ చేసుకున్న వారికి అమౌంట్ రిఫండ్ కూడా చేశాయి. సాంకేతిక సమస్యలతో తెలుగు వెర్షన్ ప్రీమియర్‌ను రద్దు చేసినట్లు తెలుస్తోంది. గురువారం యథాతథంగా హిందీతో పాటు, తెలుగులోనూ ప్రదర్శించనున్నట్లు సమాచారం. మరోవైపు దర్శకుడు ఆదిత్య ధర్ అభిమానులతో ఆసక్తికర విషయం పంచుకున్నారు. సినిమా చివరివరకూ చూడమని సూచించారు. ఎండ్ క్రెడిట్స్ పడేవరకూ థియేటర్‌లోనే ఉండాలన్నారు. ఈ పోస్ట్‌తో మరో అంశం తెర పైకి వచ్చింది. 'పార్ట్ 3' ఉంటుందంటూ సినీ ప్రియులు పోస్టులు పెడుతున్నారు. ‘ప్రియమైన 'ధురంధర్' ఫ్యామిలీ.. సినిమాను మీరెంతో ప్రేమించారు. ప్రతి చిన్న అంశాన్నీ గమనించి, గుర్తించి మెచ్చుకున్నారు. మళ్లీ మళ్లీ చూసి, ఎవరూ గుర్తించలేరనుకున్న అంశాలను కూడా గుర్తించారు. ఈ అందమైన, అంచనా వేయలేని ప్రయాణంలో మా సినిమా మీది అయింది. ఆ తర్వాత దేశానిది.. ప్రపంచానిది కూడా అయింది. ఒక ఫిల్మ్‌మేకర్‌కు ఇదొక గొప్ప గిఫ్ట్. 'ధురంధర్: ది రివెంజ్'తో మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాం. మిమ్మల్ని భావోద్వేగానికి గురి చేస్తాం. సిద్ధంగా ఉండండి. స్నేహితులు, కుటుంబం ఇలా అందరితో కలిసి ప్రతి ట్విస్ట్, ఎమోషన్ థియేటర్‌లోనే అనుభూతి చెందండి. మొబైల్ స్క్రీన్‌లో దానిని ఆస్వాదించలేరు. నా విన్నపం ఏంటంటే, దయచేసి సినిమా చూసిన తర్వాత ట్విస్ట్‌లన్నీ చెప్పేయకండి. సినిమా చూసే వారికీ ఆ అనుభూతిని ఉంచండి. ఎండ్ క్రెడిట్ టైటిల్స్ పూర్తయ్యే వరకూ సీట్ల నుంచి లేచి వెళ్లిపోకండి‘ అని దర్శకుడు ఆదిత్య ధర్ లేఖలో పేర్కొన్నారు.

# నాగ్ వందో సినిమాను రా కార్తీక్ మెప్పించేనా

టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. ఈ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రావడంతో దర్శకుడు రా కార్తిక్ పేరు ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. ముఖ్యంగా ఈ సినిమా ఫలితం తర్వాత కింగ్ నాగార్జున అభిమానుల్లో కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. కారణం ఏమిటంటే, నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 100వ సినిమాను రా కార్తిక్ తెరకెక్కించనున్నాడు. 'మేడ్ ఇన్ కొరియా' చిత్రంలో భావోద్వేగాలు ఉన్నప్పటికీ కథలోని ఎమోషన్స్‌ను బలంగా చూపించడంలో దర్శకుడు కొంత వెనుకబడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రా కార్తిక్ ప్రస్తుతం నాగార్జునతో కలిసి పనిచేస్తుండటం ఆసక్తికరంగా మారింది. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తిక్ ఈ సినిమాకు ఎలాంటి కథను సిద్ధం చేశారోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ 'మేడ్ ఇన్ కొరియా'కు వచ్చిన మిక్స్‌డ్ స్పందన తర్వాత అక్కినేని అభిమానుల్లో కొంత అనుమానం మొదలైంది. నాగార్జున వంటి సీనియర్ స్టార్‌కు 100వ సినిమా ఎంతో కీలకం కావడంతో కథ, ద అభిమానులు ఆశిస్తున్నారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434